# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఒకటి కాదు రెండు 28ఏండ్ల తరువాత ఆ స్నేహితలు మళ్లీ కలుసుకుని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్న ఆ సందర్భం మాటల్లో చెప్పలేనంత ఆనందం కలిగించింది. చిన్నతనంలో కల్లాకపటం లేని రోజుల్లో ఒకే తరగతి గదిలో కలిసి చదువుకుని, ఆడిపాడిన ఆ విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల తరువాత కలుసుకున్న క్షణాలు, చిరుప్రాయంలో ఒకరితో ఒకరికి ఉన్న అనుబంధాలు నెమరువేసుకున్న సమయంలో వారంతా మధురానుభూతిని పొందారు. ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకుని అవధుల్లేని ఆనందం పొందారు. ఇలాంటి అరుదైన ఘటనకు ఖమ్మంలోని శ్రీశ్రీ సర్కిల్ సమీపంలోని ఓ హొటల్ ఇందుకు వేదిక అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...కేంద్రీయ ప్రాథమికోన్నత పాఠశాల (సీపీఎస్) ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో 1996 సంవత్సరం లో 7 వ తరగతి చదివిన పూర్వ విధ్యార్థుల గెట్ టు గెదర్, 28 సంవత్సరాల తర్వాత, ఖమ్మం లో 28.01.2024, ఆదివారం శ్రీ శ్రీ సర్కిల్ లో వున్న ఒక గెస్ట్ హౌస్ లో సంతోషాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ ఎంతో సంతోషంగా తమ స్నేహితులను కలుసుకొని ఆనందం వ్యక్త పరిచారు. ఎక్కడ ఉన్నా, ఏమి చేస్తున్న అందరూ తమ గుండెల్లో వుంటారని ఎంతో చక్కగా రానున్న తరాలకు ఒక ఆదర్శమైన జీవితం జీవిస్తూ, ఒకరికి ఒకరు సహాయ సహకారములు అందిస్తూ ముందుకు సాగుదాం అని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా చెప్పడం నిజంగా చాలా గొప్ప విషయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఈ గెట్ టుగెదర్ పార్టీ అరెంజ్ చేసిన శ్యామ్, రవీందర్, సుందర్ లు ధన్యవాదాలు తెలిపారు. ఈ స్నేహ బంధం అందరికి ఆదర్శం అవ్వాలని కోరుకుంటూ వీడ్కోలు పలికారు.

